HMDA & RERA Approved
కాసా త్రయంబక్, గుండ్ల పోచంపల్లి, కొంపల్లి

Casa Traimbak, Gundla Pochampally, Kompally,Hyd
2 & 3 Bed room flats are ready to occupy
Corporate Office: 2nd Floor, Green tech Square, Kavuri Hills, Hyderabad
Ph No: +91 89824 38982

# కరపత్రం

SINCE 2014

గురువారం ఆగస్ట్ 27, 2026 | సంపుటి : 2 | సంచిక : 316 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## రాహుల్ గాంధీకి బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి లేఖ

హైదరాబాద్:
నిషేధిత భూముల అంశంపై ఎందుకు స్పందించడం లేదంటూ రాహుల్ గాంధీకి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు.



2 లో

## సూర్యాపేట రోడ్డు ప్రమాదం..
## సీఎం, మంత్రుల సంతాపం

హైదరాబాద్:
సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును ఆదేశించారు.



2 లో

## అమెరికాలో తెలంగాణ
## యువకుల దుర్మరణం

ఎన్నారై న్యూస్:
అమెరికా స్టేట్ ఫ్లోరిడాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు భారతీయులు మృతి చెందారు. మృతి చెందిన వాళ్లు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాళ్లని సమాచారం.







## నాగార్జునసాగర్‌లో
# మళ్లీ జల వివాదం

- బోర్డు అనుమతి లేకుండానే ఏపీ నీటి విడుదల
- కుడి కాలువ ద్వారా 1,600 క్యూసెక్కులు విడుదల
- ఏపీకి కేటాయించిన 10 టీఎంసీలు ఇప్పటికే వినియోగం
- తెలంగాణకు ఇంకా నీటి వాటా మిగిలే ఉంది
- ఎడమ కాలువ ద్వారా తెలంగాణ 1,000 క్యూసెక్కులు విడుదల
- ఇరు రాష్ట్రాల మధ్య మళ్లీ ఉద్రిక్తత
- సాగర్ నీటిపై మళ్లీ పంచాయితీ!

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ దగ్గర మరోసారి జల వివాదం తెరపైకి వచ్చింది. ఇరు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులు, వినియోగంపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మే నెలలో కృష్ణా నృష్ణా బోర్డు సమావేశంలో ఇరు రాష్ట్రాలకు నీటిని కేటాయించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీలు, తెలంగాణకు 15 టీఎంసీల నీటిని కేటాయించారు. అయితే ఏపీ తనకు కేటాయించిన 10 టీఎంసీల నీటిని ఇప్పటికే పూర్తిగా వినియోగించుకుంది.

ఈ తరుణంలో కృష్ణా నృష్ణా బోర్డు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ, ఏపీ ఇరిగేషన్ , జెన్‌కో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి. కుడి కాలువ పవర్‌హౌస్ ద్వారా ఏకంగా 1600 క్యూసెక్కుల నీటిని ఏపీ అధికారులు విడుదల చేశారు.మరోవైపు, తెలంగాణకు ఇంకా నీటి వాటా మిగిలి ఉండటంతో.. స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. తెలంగాణ వాటాలో భాగంగా ఎడమ కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నిబంధనలకు విరుద్ధంగా, బోర్డు అనుమతి లేకుండా ఏపీ నీటిని విడుదల చేయడంపై ఇప్పుడు తీవ్ర వివాదం చెలరేగింది.

## సీజేపీ నిరసనల తర్వాత.. ఇన్‌స్టాలో మోదీ, రాహుల్ క్రేజ్

- యువతను ఆకట్టుకునేందుకు నేతల సోషల్ మీడియా ఫోకస్
- ఇన్‌స్టాగ్రామ్‌లో మోదీ, రాహుల్ గాంధీ ఎంగేజ్‌మెంట్ భారీగా పెరుగుదల
- మోదీ ఇన్‌స్టా ఎంగేజ్‌మెంట్ 289.9% పెరుగుదల
- రాహుల్ గాంధీ ఎంగేజ్‌మెంట్ 180.7% పెరుగుదల
- మోదీ పోస్టులకు సగటు ఎంగేజ్‌మెంట్ 11.9 లక్షల నుంచి 46.3 లక్షలకు
- రాహుల్ పోస్టులకు 1.52 లక్షల నుంచి 4.26 లక్షలకు పెరుగుదల
- విద్యార్థులతో మోదీ వీడియోలు.. రాహుల్ AMA సెషన్లు
- యువతలో రాజకీయ నేతల సోషల్ మీడియా ప్రభావం పెరుగుతోంది
- ఇన్‌స్టాలో యువతను ఆకట్టుకుంటున్న అగ్రనేతలు!





2 లో

## ప్రజల ఆస్తులపై ప్రభుత్వమే కబ్జాదారు : హరీశ్‌రావు

- ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే 22ఏలో చేర్చారు
- ప్రభుత్వమే భూముల పాలిట కబ్జాదారుగా మారిందని ఆరోపణ
- కూకట్‌పల్లిలో 22ఏ బాధితులతో హరీశ్‌రావు సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వం భూముల కేంద్రంగా పాలన సాగిస్తోందని విమర్శ
- రెండున్నరేళ్లలో రూ.30 వేల కోట్ల విలువైన భూములు అమ్మారని ఆరోపణ
- ప్రజల భూములు సైతం 22ఏ నిషేధిత జాబితాలోకి తెస్తున్నారని విమర్శ
- భూములు సేకరించి అనుచరులకు కట్టబెడుతున్నారని ఆరోపణ
- ప్రజల భూములకు రక్షణ ఏది?



2లో..

హైదరాబాద్:
ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టారని, ప్రభుత్వమే ప్రజల ఆస్తుల పాలిట కబ్జాదారుగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంష్ట ఖుశీ) విమర్శించారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో 22ఏ నిషేధిత భూముల బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు."గతంలో కేసీఆర్.. ప్రజలు కేంద్రంగా పాలన సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూములు కేంద్రంగా పాలన సాగిస్తోంది. కేసీఆర్ సీఎం కాగానే.. ముందుగా ప్రజల సమస్యలపై దృష్టి సారించారు.

## ఆగస్టు 29న ఎథిక్స్ కమిటీ కీలక భేటీ



- పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై మరోసారి విచారణ
- మార్చి అసెంబ్లీ ఘటనపై ఇప్పటికే వివాదం
- కడియం శ్రీహరిపై అనుచిత వ్యాఖ్యల ఆరోపణలు
- కౌశిక్ రెడ్డిపై గతంలోనూ పలు ఫిర్యాదులు
- జులైలో సమావేశమైనా నిర్ణయం వెలువడలేదు
- ఆగస్టు 29న మరోసారి భేటీ కానున్న ఎథిక్స్ కమిటీ
- విచారణకు హాజరవుతానన్న కౌశిక్ రెడ్డి
- కమిటీ నిర్ణయంపై తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ
- తదుపరి చర్యలపై స్పీకర్ నిర్ణయం కీలకం
- కౌశిక్ రెడ్డిపై వేటు పడుతుందా?

02

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## 'సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత వ్యాఖ్యలతో
# నాకేం సంబంధం'



2లో..

- సుస్మిత వ్యాఖ్యలతో నాకేం సంబంధం లేదు: రాజగోపాల్‌రెడ్డి
- మునుగోడు నిధుల కోసమే భట్టిని కలిశా
- రేవంత్‌పై వ్యక్తిగత విమర్శలు చేయలేదు
- కాంగ్రెస్‌లో తెలంగాణ నాయకత్వాన్ని తొక్కే కుట్ర
- ఉద్యమ నేతలను విమర్శిస్తే ఊరుకోం
- సుస్మిత అంశం ఏఐసీసీ కమిటీ చూస్తుంది

## కాంగ్రెస్‌ను వీడేది లేదు: కొండా మురళి

- సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు
- "నా బిడ్డ ప్లాన్-బి ఏంటో తెలియదు"
- సోనియా, రాహుల్, ప్రియాంకపై పూర్తి విశ్వాసం
- క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వరకు మౌనం
- కొండా సురేఖ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు



2లో..

హైదరాబాద్:
తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు."కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ ప్లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది. ప్లాన్-బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను" అని కొండా మురళి వ్యాఖ్యానించారు.



2 లో

## జీసీసీలకు హైదరాబాద్ తొలి ఎంపిక: శ్రీధర్‌బాబు

- గతేడాది రాష్ట్రానికి 75 జీసీసీలు
- వచ్చే ఏడాది మరో 100 జీసీసీలు లక్ష్యం
- ఐటీతో పాటు పలు రంగాల్లో పెట్టుబడులు
- హైదరాబాద్‌లో ఆక్టేవ్ కొత్త ఇన్నోవేషన్ సెంటర్
- జీసీసీలకు హైదరాబాద్ హబ్‌గా మారుతోంది

మాదాపూర్:
ప్రపంచస్థాయి కంపెనీలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు తొలి ఎంపికగా హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గతేడాది రాష్ట్రంలోకి 75 జీసీసీలు వచ్చాయన్నారు. వచ్చే ఏడాది నాటికి మరో 100 సెంటర్లను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఆక్టేవ్ ఇంటెలిజెన్స్ సంస్థ హైటెక్ సిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన గ్లోబల్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. నగరంలో కేవలం ఐటీ మాత్రమే కాకుండా స్పోర్ట్స్ టెక్నాలజీ, మీడియా, హాస్పిటాలిటీ, క్యాపిటల్ మార్కెట్స్, ట్రేడింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాలకు చెందిన కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం ఆగస్ట్ 27, 2026

# జనగామలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కరపత్రం ప్రతినిధి వరంగల్/జనగాం/ఆగస్టు 26



జనగామ జిల్లా ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జనగామ రైల్వే స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పేదలు,నిరుపేదలకు పండ్లు,డబుల్ రొట్టె,ఫ్రూటీ పానీయాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు,అడ్వకేట్ మహమ్మద్ జమాల్ షరీఫ్ మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచానికి మానవత్వం,ప్రేమ,శాంతి,దయ,సోదరభావం వంటి గొప్ప సందేశాలను అందించారని అన్నారు.ప్రవక్త జీవితం,నిజాయితీ,కరుణ,మంచి నడవడిక ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ప్రవక్త చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో శాంతి,సోదరభావం,మానవతా విలువలను పెంపొందించాలని జమాల్ షరీఫ్ పిలుపునిచ్చారు.పేదలు,నిరుపేదలను ఆదుకోవడం,వారి కష్టాల్లో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ షకీల్,ఎం.డి.కమాలుద్దీన్,ఎం.డి.సాజిద్,ఎం.డి.అన్వర్,ఎం.డి.హాఫీజ్,ఎం.డి.కలీం ఉద్దీన్,ఎం.డి.ముస్తఫా,ఎం.డి.అనీస్,ఎం.డి.రిజ్వాన్,ఎం.డి.జబ్బార్, అబ్దుల్ మన్నాన్ రాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్స్ జాగీర్‌లో ఆగస్టు 26న ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

- హజరత్ యహియ పాషా ఖాద్రి షోయబ్ బాబా పురాని హవేలీ

కరపత్రం ప్రతినిధి వరంగల్,ఆగస్టు 25



వరంగల్: ఉర్స్ జాగీర్‌లోని పురనీ హవేలీకి చెందిన ఖాన్ఖా ఖాద్రీ ఆధ్వర్యంలో ఆగస్టు 26,బుధవారం ఈద్ మిలాద్ ఉన్ నబీ(సల్లల్లాహు అలైహి వసల్లం)వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు షోయబ్ బాబాగా ప్రసిద్ధి చెందిన హజ్రత్ సయ్యద్ షా యహ్యా పాషా ఖాద్రీ తెలిపారు.మంగళవారం ఉర్స్ జాగీర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలను వెల్లడించారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం)ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జుహర్ నమాజ్ అనంతరం పవిత్ర అవశేషాల దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.కార్యక్రమానికి బర్గా మషూక్ రబ్బానీ సజ్జాదా నషీన్ హజ్రత్ సయ్యద్ షా హైదర్ హిలాలుద్దీన్ ఖాద్రీ,హజ్రత్ సయ్యద్ ఖ్వాజా హదియుద్దీన్ చిష్తీ అలీ పాషా, బర్గ హజ్రత్ షంషేర్ బర్హా నషీన్ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు.కార్యక్రమాన్ని షోయబ్ పాషాగా పిలువబడే హజ్రత్ సయ్యద్ షా యహ్యా పాషా ఖాద్రీ,హజ్రత్ సయ్యద్ షా హుస్సేన్ ఖాద్రీ పర్యవేక్షించనున్నారు.వరంగల్ ముహమ్మదియా ఖైరుల్ ఉలూమ్ నాజిమ్ ఉల్ జామియా హజ్రత్ మౌలానా ఖ్వాజా జాఫర్ అల్ అబిదిన్ ఖాద్రి రిజ్వీ,మషాఖియా మసీదు ఇమామ్,ఖతీబ్ ముఫ్తీ షరాఫుద్దీన్,మౌలానా ముహమ్మద్ షఫీ ప్రత్యేక ప్రసంగాలు చేయనున్నారు.అజీజ్ సలీం కార్యక్రమ నిర్వహణను చేపట్టనున్నారు.విలేకరుల సమావేశంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ మసూద్‌తో పాటు శిష్యులు,భక్తులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉర్సు దర్గా,పోచమ్మైదాన్‌లో మిలాద్ ఉన్ నబీ ప్రత్యేక ప్రార్థనలు

- ఉరుసు కరీమ్మాబాద్ దర్గా పీఠాధిపతులు ఉబెద్ బాబా, నవీద్ బాబా
- దర్గా ఆవరణలో విశ్రాంతి గదులను ప్రారంభించారు మంత్రి, పీఠాధిపతులు





కరపత్రం ప్రతినిధి వరంగల్,ఆగస్టు 26

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఉర్సు దర్గా,పోచమ్మైదాన్ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.ఉర్సు కరీమాబాద్ దర్గా పీఠాధిపతులు ఉబెద్ బాబా,నవీన్ బాబాలతో కలిసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు కీర్ పంపిణీ చేశారు.ఉర్సు దర్గాకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన విశ్రాంతి గదులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి,ప్రేమ,కరుణ,సోదరభావం,మానవతా విలువలను బోధించారని పేర్కొన్నారు.ప్రవక్త చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం,కులమత సామరస్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యంగా జీవించడమే ప్రవక్త మహమ్మద్ బోధనల సారాంశమని మంత్రి అన్నారు.మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజలందరిలో ప్రేమ,సోదరభావం,మానవతా దృక్పథాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మీసాల ప్రకాష్ లైబ్రరీ చైర్మన్,వాల్టిక్ మోడర్న్ డోర్స్ మేనేజింగ్ పార్టనర్,హౌస్ బిల్డర్ మహమ్మద్ మాక్దూమ్ అహ్మద్,తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్,సయ్యద్ వసీం,ముస్లిం మత పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్జర్వేషన్ హోమ్ పిల్లలకు విద్యా కిట్లు

- సృజనాత్మక నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత..వి ఫర్ యు సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం



కరపత్రం ప్రతినిధి వరంగల్,ఆగస్టు 26

వరంగల్ నగరంలోని అబ్జర్వేషన్ హోమ్‌లో నివసిస్తున్న పిల్లల కోసం మంగళవారం ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు.'వి ఫర్ యు'సామాజిక సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు పెయింటింగ్ సామగ్రి,పుస్తకాలు,నోట్‌బుక్‌లు,పెన్నులు,ఇతర స్టేషనరీని పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ జన్ను అహరోన్ మాట్లాడుతూ..ప్రతి చిన్నారిలోనూ ఓ కళాకారుడు దాగి ఉంటాడన్నారు.పిల్లల మానసిక పరిపక్వత,ఆలోచనా విధానం,సృజనాత్మక సామర్థ్యం పరస్పరం ముడిపడి ఉంటాయని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని అన్నారు.'వి ఫర్ యు'సంస్థ ప్రతినిధి జన్ను క్రాంతి మాట్లాడుతూ..అబ్జర్వేషన్ హోమ్‌లో నివసిస్తున్న పిల్లలు తాము సమాజానికి దూరంగా ఉన్నామనే భావనకు లోనుకాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.పిల్లలు కలలు కనడంతోపాటు వాటిని రంగుల రూపంలో కాగితంపై ఆవిష్కరించడం వారి ప్రవర్తన,భవిష్యత్తు వికాసానికి దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి అవసరమైన సామగ్రిని అందించి సహకరించిన సామాజిక కార్యకర్త శ్రీనివాస్ పప్పుకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో హోమ్ సూపర్‌వైజర్ వడపల్లి శ్రీదేవి,స్వప్న,సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు.అనంతరం చిన్నారులు చిత్రాలు గీసి తమ సృజనాత్మకతను చాటుకోవడంతోపాటు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నూతన శాఖను ప్రారంభించిన ఎంపీ డా. కడియం కావ్య

కరపత్రం ప్రతినిధి /హనుమకొండ, ఆగస్టు 26

హనుమకొండ బాల సముద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నూతన శాఖను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్‌ను సందర్శించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్లను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.



ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ నూతన శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం



ఉందని ఎంపీ తెలిపారు. ఏబీసీ ఫ్యామిలీ సెలూన్ నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్ మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెలూన్ సిబ్బంది, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు మాయలో పడొద్దు.. బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు

- బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- 25 ఏళ్లలోపు వారిలో వినియోగం ఆందోళనకరం
- మత్తుతో మానసిక, శారీరక సమస్యలు తప్పవు
- నశా ముక్త్ భారత్ అభియాన్‌తో విస్తృత అవగాహన
- యువతకు అవగాహన కల్పించడమే లక్ష్యం
- మత్తుకు దూరంగా ఉంటామని నాయకులు, యువత ప్రతిజ్ఞ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 26





మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగంలో 25 ఏళ్లలోపు యువత అధికంగా ఉండటం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే యువత మానసిక, శారీరక సమస్యలకు గురికావడంతోపాటు తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించేందుకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం కుత్బుల్లాపూర్‌లోని తన నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల మార్గాల్లో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు.

**మత్తు అలవాటు భవిష్యత్తుకు ముప్పు**

మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివేకానంద్ అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో రాజయోగిని బీకే. జ్యోతి బహన్‌జీ, ఎస్ఆర్.నగర్ ఇన్‌చార్జి బీకే. మంజుల, బీకే. నాందేవ్, బీకే. నరేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# శాంతి, సహనం, మానవతా విలువలకు మిలాద్ ఉన్ నబీ ప్రతీక

- ప్రవక్త మహమ్మద్ (స) బోధించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి
- జగద్గిరిగుట్టలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా ర్యాలీ.. ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

జగద్గిరిగుట్ట, ఆగస్టు 26 కరపత్రం ప్రతినిధి

శాంతి, సహనం, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి ఉన్నత విలువలను చాటిచెప్పేదే మిలాద్ ఉన్ నబీ పండుగ అని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్



మగ్దూమ్‌నగర్‌లో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన భారీ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ (స) ప్రపంచానికి అందించిన శాంతి, సహనం, ప్రేమ, కరుణ, పరస్పర గౌరవం, పేదల పట్ల దయ, మానవ సేవ వంటి సందేశాలు సమాజానికి



ఆదర్శనీయమని అన్నారు. మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవంతో సమాజంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. "ప్రేమ.. శాంతి.. కరుణ.. ప్రవక్త మహమ్మద్ (స) చూపిన మానవతా మార్గం" అనే సందేశంతో ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని మిలాద్ ఉన్ నబీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. ఆజం, సీనియర్ నాయకులు సయ్యద్ సాజిద్, పాషా, ఖయ్యూమ్, మహమ్మద్ మెహమూద్, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సోహెల్, ఎస్‌కే. జావీద్, మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ అక్బర్, సయ్యద్ జలీల్, సురేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి మిలాద్ సందేశం

- శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలి
- మిలాద్ వేడుకల్లో కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 కరపత్రం ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రోడా మేస్త్రి నగర్ డివిజన్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తూ మతసామరస్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవతా విలువలు మరింత బలపడినప్పుడే అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రజల్లో ప్రేమ, సోదరభావం, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తుందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలను జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. ఈ వేడుకల్లో మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మైనార్టీ మతపెద్దలు, స్థానిక నాయకులు జహంగీర్, సలీం, రషీద్, షాకీర్ తదితరులతో పాటు పలువురు ముస్లిం యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిలాద్-ఉన్-నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, సోదరభావ వాతావరణంలో కొనసాగాయి.

# ఇంద్రమ్మ ఇళ్లను ప్రారంభించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి

## - పేదల సొంతింటి కల సాకారం



గజ్వేల్ ఆగస్ట్ 26, కరపత్రం ప్రతినిధి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో కట్ట శ్రీనివాస్ & ప్రభావతి బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇం దిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారు లు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సం తోషంగా ఉన్నదన్నారు నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్రెడ్డి, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంక్ష రెడ్డి నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నందిని ,వందన కాంగ్రెస్ నాయకులు సర్పంచుల పోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి,సుఖేందర్ రెడ్డి, శివ రెడ్డి, నరేష్ గౌడ్, శ్రీనివాస్,గ్రామ అధ్యక్షుడు అందొల్ నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్ర రెడ్డి,బాల్ గౌడ్,మంద నరసింహులు బాల్ రాజు గౌడ్ అంజా గౌడ్, ఆకుల ప్రభాకర్ ,బోయిని రామచంద్రం,నరేందర్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేశం బిక్షపతి, టైటాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలే 'సంఘమిత్రలు'

- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి మహిళ భాగస్వామి కావాలి
- 112కు సమాచారం ఇవ్వండి..యువత భవిష్యత్‌ను కాపాడండి
- వరంగల్ సీపీ శ్వేత,కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా







**కరపత్రం ప్రతినిధి వరంగల్/జనగామ,ఆగస్టు 26**
మాదకద్రవ్యాల నిర్మూలనలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత పిలుపునిచ్చారు.ప్రతి మహిళ తన కుటుంబంతోపాటు గ్రామాలు,పట్టణాలను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడే 'సంఘమిత్ర'గా మారాలని సూచించారు.మాదకద్రవ్యాల విక్రయం,రవాణా,వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు 'సంఘమిత్ర--మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు'నిర్వహించారు.కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా,డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి సీపీ శ్వేత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.మహిళల భాగస్వామ్యం కీలకం ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ..రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సంఘాలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు.గర్భిణులకు పోషకాహారం,చిన్నారులకు మధ్యాహ్న భోజనం,అక్షరాస్యత,కుటుంబ సంక్షేమం,సామాజిక ఆడిట్ తదితర కార్యక్రమాల్లో మహిళలు ముందున్నారని చెప్పారు.ఇదే స్ఫూర్తితో డ్రగ్స్ నిర్మూలనలోనూ భాగస్వాములు కావాలని కోరారు.కమిషనరేట్ పరిధిలో సుమారు 26 లక్షల జనాభాకు 3 వేల మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని,అందువల్ల ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.పంజాబ్,హర్యానా వంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ కారణంగా జరిగిన నష్టాన్ని ప్రస్తావిస్తూ..తెలంగాణలో అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.బానిసలను నేరస్తులుగా చూడొద్దు గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం కొంతకాలం తర్వాత మెదడు,నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని సీపీ వివరించారు.డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్తులుగా చూడకుండా చికిత్స,పునరావాసం ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావాలని సూచించారు.ప్రతి మహిళా సంఘ సమావేశంలో డ్రగ్స్,సైబర్ నేరాలు, మహిళల భద్రతపై చర్చించాలని కోరారు.గ్రామాల్లో గంజాయి విక్రయాలు,రవాణా,వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా,ఎవరైనా డ్రగ్స్‌కు బానిసైనట్లు గుర్తించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని,అవసరమైతే బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు.పిల్లల ప్రవర్తనపై నిఘా పాఠశాల నిర్వహణ కమిటీల్లోని మహిళా సభ్యులు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలని సీపీ సూచించారు.విద్యార్థులు అకస్మాత్తుగా పాఠశాలకు గైర్హాజరు కావడం,తల్లిదండ్రుల మాట వినకపోవడం,అనుమానాస్పదంగా ప్రవర్తించడం వంటి మార్పులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.'సంఘమిత్ర' కార్యక్రమం ఒక్కరోజుకే పరిమితం కాదని..మండల,జిల్లా సమాఖ్యల సమావేశాల్లో పోలీసు అధికారులు పాల్గొని డ్రగ్స్ నిర్మూలన,సైబర్ నేరాల నివారణ,మహిళల భద్రతపై అవగాహన కల్పిస్తారని చెప్పారు.ప్రతి ఇంటికీ డ్రగ్స్ వ్యతిరేక సందేశం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ..జిల్లాలో సుమారు 1.25 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని,వారి ద్వారా ప్రతి ఇంటికీ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని తీసుకెళ్లవచ్చని అన్నారు.మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్య సమస్యలతోపాటు కుటుంబాల్లో గృహహింస,ఆర్థిక ఇబ్బందులు,సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు.జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ కేసులతో ఉద్యోగాలకూ దెబ్బ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ..డ్రగ్స్ మొదట సరదాగా ప్రారంభమై చివరకు ప్రాణాంతక వ్యసనంగా మారుతుందని హెచ్చరించారు.పిల్లలు ఆలస్యంగా ఇంటికి రావడం,రాత్రిళ్లు మేల్కొని ఉండటం,కొత్త స్నేహాలు పెరగడం,ప్రవర్తనలో మార్పులు,చేతులపై ఇంజెక్షన్ గుర్తులు,పెదాలు నల్లబడటం వంటి లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.ఎన్‌డీపీఎస్ చట్టం--1985 ప్రకారం మాదకద్రవ్యాల సేవనం,విక్రయం,రవాణా,నిల్వ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు.డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపైనా ప్రభావం పడుతుందని హెచ్చరించారు.సైకాలజిస్ట్ డా.విజయక్రాంతి డ్రగ్స్ వల్ల కలిగే శారీరక,మానసిక దుష్ప్రభావాలు,చికిత్స,పునరావాసంపై ప్రజెంటేషన్ ఇచ్చారు.విద్యార్థులు,పోలీస్ జాగృతి కళాబృందం నాటికలు,సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం పాల్గొన్నవారితో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య,ఏపీడీ నూరుద్దీన్,ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,వేణు,జానకీరాంరెడ్డి, సతీష్,చాకలి ఐలమ్మ సమాఖ్య నాయకురాలు మమతతోపాటు పోలీస్ అధికారులు,సిబ్బంది,మహిళా సంఘాల ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.
2

## మానవత్వం చాటుకున్న ఎస్సై ఆరోగ్యం

-దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం-



**వర్గల్ ఆగస్ట్ 26 కరపత్రం ప్రతినిది**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది విషయం తెలుసుకున్న గౌరారం ఎస్సై ఆరోగ్యం తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు విచారణలో బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయి రూ.4000 దహన సంస్కారాలు చేసేందుకు సహాయం ఆర్థిక సహాయం- అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయిత రవికుమార్, పాలకవర్గంతోపాటు గ్రామస్థులు, కుటుంబ సభ్యులున్నారు

## జీవితంపై విరక్తి చెంది మైనర్ బాలిక ఆత్మహత్య

**వర్గల్ ఆగస్ట్ 26 కరపత్రం ప్రతినిది**
జీవితంపై విరక్తి చెంది మైనర్ బాలిక ఇంటిలోని ఇనుప కొక్కీకి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది గౌరారం ఎస్ ఐ ఆరోగ్యం
తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన కొత్త జ్యోతి (16) మృతురాలి తల్లి కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతుశీది మృతురాలి తండ్రి కుటుంబ బాగోగులు చూసుకునేవాడు కాదు. దీంతో మృతురాలు త మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది బుధవారం తన ఇంటిలోని ఇనుప కొక్కీకి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు గౌరారం ఎస్ ఐ ఆరోగ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## అర్హులైన వారికి పెన్షన్ దరఖాస్తుల ఆహ్వానం

- ఏడు కేటగిరీలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం
- ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరణ.. అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి... డిప్యూటీ కమిషనర్ వెంకట్ రాములు

**గాజులరామారం, ఆగస్టు 26 కరపత్రం ప్రతినిది**
తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలో అర్హత కలిగిన వారికి పెన్షన్ పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రాములు తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హులైతే 2026 ఆగస్టు 31లోగా సమీపంలోని మీ సేవా కేంద్రం లేదా గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచించారు.
ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## దొంగతనం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**ములుగు ఆగస్ట్ 26,కరపత్రం ప్రతినిది**
సిద్ధిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులోని నిందితులు పర్వతం నరసింహులు (29) , తూర్పాటి వంశీ (20) అనే వ్యక్తులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం న్యాయమూర్తి సిరిగిరి మనివీర్ తీర్పు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే ములుగు పోలీస్ స్టేషన్లో తైల బీరయ్య (47) తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ పోయిందని ఇచ్చిన ఫిర్యాదు పై 3 నవంబర్ 2025న కేసు నమోదు చేయడమైనది.ఈ కేసులో దర్యాప్తు అధికారి ములుగు ఎస్ఐ రఘుపతి సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేయడమైనది. విచారణ సందర్భంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె . మాధవి వాదనలు వినిపించగా లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి , ములుగు కోర్టు సీడీఓ స్వామి సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించారు.సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు ఇతర ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం న్యాయమూర్తి సిరిగిరి మనివీర్ నిందితుడిని దోషిగా నిర్ధారించి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్, అభినందించారు.

## రామంతాపూర్‌లో రహదారిపైనే చెత్త కుప్పలు.. వర్షాకాలంలో దోమల బెడదతో ప్రజల అవస్థలు

- జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- చెత్త తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి



**ఉప్పల్, ప్రతినిధి గౌరవ్ బీడ్కర్**
నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది. రామంతాపూర్ ప్రాంతంలో జీహెచ్ఎంసీ సిబ్బంది చెత్తను సకాలంలో తరలించకుండా రహదారి పక్కనే పేరుకుపోయేలా వదిలేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్త కుప్పల నుంచి వెదజల్లుతున్న దుర్వాసనతో పాటు అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో చెత్త కుప్పల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. అంతే కాకుండా రహదారిపైనే చెత్త పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. చెత్త కారణంగా దుర్వాసనతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పరిస్థితిపై వెంటనే స్పందించాలని, రహదారులపై పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించడంతో పాటు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రేయింగ్ వంటి ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ముద్దునూరు గ్రామ సర్పంచ్ పసుల సునంద-సదానందం





**కరపత్రం ప్రతినిది దుగ్గొండి, ఆగస్టు 26**
తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పంపిణీ చేస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం ముద్దునూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పసుల సునంద-సదానందం చేతుల మీదుగా గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, వేగంగా అందుతాయని తెలిపారు. ఆహార భద్రతతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఈ స్మార్ట్ రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటపోతుల శైలజ కృష్ణ, జీపీఓ వాంకుడోత్ బికారి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగలాపూర్ సైలాని బాబా దర్గాలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు





**కరపత్రం ప్రతినిది వరంగల్,ఆగస్టు 26**
వరంగల్: మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగలాపూర్‌లోని సైలాని బాబా దర్గాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదానం చేశారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా సైలాని బాబా మాట్లాడుతూ కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యంగా జీవించడమే ప్రవక్త మహమ్మద్ బోధనల సారాంశమని అన్నారు.మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజలందరిలో ప్రేమ,సౌభ్రాతృత్వం,మానవతా దృక్పథాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయతలతో కలిసిమెలిసి జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రసిద్ధ దర్గాలకు సంబంధించిన విశిష్ట వస్తువులను భక్తుల సందర్శనార్థం ప్రదర్శించారు.కార్యక్రమానికి వేలాది మంది భక్తులు సైలాని బాబా దర్గాకు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అమెర్,షేక్ మెయిన్,దర్గా నిర్వాహకులు,భక్తులు,ఇరువర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీ సందర్భంగా తవకుల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ లంగర్-ఎ-ముహమ్మద్

- తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ మొహమ్మద్ అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో





**కరపత్రం ప్రతినిది వరంగల్,ఆగస్టు 26**
మిలాద్-ఉన్-నబీ(సల్లల్లాహు అలైహి వసల్లం)పర్వదినాన్ని పురస్కరించుకుని తవకుల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ లంగర్-ఎ-ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వందలాది మంది పేదలు,నిరుపేదలు,సామాన్య ప్రజలకు అన్నదానం చేశారు.ప్రతి ఏడాది నిర్వహిస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా తవకుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ముహమ్మద్ అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభమైన లంగర్‌కు ప్రవక్త భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసి సేవలందించారు.మత సామరస్యం,సేవాభావం,పేదలకు అండగా నిలవడం లక్ష్యంగా తవకుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ చాంద్ పాషా,మహమ్మద్ మషూక్,హసన్ అలీ బెగ్,దస్తగీర్,మహమ్మద్ షఫీ,రౌఫ్,అంకుష్ తదితరులు పాల్గొన్నారు..